# కెరలి

## (నవలా మాలిక-1)


కవి-శిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# KUNTHI

***by Kavishiromani Aacharya Raavikanti Vasunandan***

**Prof.R. VASUNANDAN (Retd.)**
#6-35/26,Malla Reddy Enclave
Beside Life Line High School,
Sai Colony, Beeramguda,
Hyderabad - 502 032

Mobile : 098498 52182
Email: vasunandanraavikanti@gmail.com
Courier : DTDC, Ashok Nagar, Beeramguda-502 032

**© Author**

Published Book No. **86**
First Edition : **2016**
Copies : 1000

Price : ₹ **50/-**

Cover Design : Chandravathi D.T.P : Shantha Kumari

For Copies:

**ALL BRANCHES OF NAVACHETANA PUBLISHING HOUSE**

**Navodaya Book House**
# 3-3-865, Street Opp. to Arya Samaj Mandir
Near Kachiguda Cross Roads,Hyderabad - 500 027
Ph: 040 - 24652387

**Sai Venkataramana Book Distributors**
# 1-1-725/B/1/1, Near Canara Bank, Ghandhi Nagar,
Hyderabad-500 080. Ph : 040-27543500, Cell : 9676799500

**Telugu Book House**
3-3-862, Kachiguda 'X' Roads opp. Arya Samaj Mandir,
Hyderabad-27 Cell : 9247446497, Ph : 040-65347374

*Printed at:*
**KESHAVA GRAPHICS,**
3-4-709, Narayanaguda, Hyderabad-500 027
Ph : 27560543, 27564141

# 1

**క**న్ను పొడుచుకున్నా కానరాని కటిక చీకటి, ప్రకృతి కాంత నల్లని ముసుగు కప్పుకున్నట్టు. నక్షత్రాల గుడ్డి వెలుగు ప్రతిఫలిస్తున్న నదీతరంగాల మిలమిలలు. బిగుసుకుపోయిన గాలి, ఏదో జరగబోతున్న మహాఘోరాన్ని, అమానుషరాక్షసకృత్యాన్ని చూడలేక ఉద్వేగంతో ఊపిరిబిగబట్టినట్టు. భయంకర నిశ్శబ్ద నేపథ్యం!

నదిగట్టు మెట్ల మీదుగా పట్టిపట్టి అడుగులు వేస్తూ అలల దగ్గరికి తరలివస్తున్న, చిన్నారి. పరులకూ, దూరాలకూ కనిపించకుండా కొంగు కప్పిన మసకలాంతరు ఆరిపోకుండా జాగ్రత్త పడుతూ ఆమె పక్కనే మెల్లగా మెట్లు దిగుతున్న పరిచారక వంటి ఒక యువతి. ఆ చిన్నారి మరో పక్క కొద్దిగా వణుకుతూ, ఆమె నడుంమీద చేయివేసి అనుసరిస్తున్న మరో ముదుసలి. బహుశా! దాది కావచ్చు. కప్పల బెకబెకలూ, మిణుగురుల సవ్వడులూ.

ఎక్కెక్కి పడివచ్చే ఏడుపునూ ఎక్కిళ్లనూ అతికష్టం మీద ఆపుకుంటున్నది ఆ శుభలక్షణ లక్షితాంగి. తళుక్కుమనే ముఖబింబం ఆమెది అంత చీకటిలోనూ, అతి పరిమితమైన రత్నాభరణాల కాంతిలో. చెవిదుద్దులు, ముక్కుపుడక, పాపిట చేరు–అంతే! అంతకు మించిన వెలుగు ఆమె చిట్టి చేతుల్లోని పొత్తిళ్లలో నుండి చిమ్ముకు వస్తున్నది, ఎంత కప్పినా ఆగకుండా పై దుప్పటితోనూ కప్పుతున్నది మాటిమాటికీ ఎవరికంటా ఆ వెలుగు పడకుండా చుట్టూ పరికిస్తూ నెమ్మదిగా దిగివచ్చారు ముగ్గురూ కాళ్లు తడిపే నదినీళ్లదాకా.

చల్లని నీళ్లు. జివ్వుమనిపించే గాలి, ప్రసరించడం ప్రారంభించింది ఏం జరుగుతుందో అని తొంగి తొంగి చూస్తూ. చిన్నపాటి వెదురు పేటిక నదినీళ్లపై తేలియాడేలా ఉంచింది పరిచారిక. ఒత్తుకోకుండా మెత్తని పట్టువస్త్రాలు పరిచింది. కన్నీటి ముద్దులతో పొత్తిళ్లలోని కసిగందును కాలి నుండి తలవరకూ తడుపుతూ పొత్తిళ్లతో సహా బుట్టలో ఉంచింది ఆ చిన్నారి. ఏడవటంలేదు కన్నులైనా పూర్తిగా తెరవలేని ఆ పసిపాప. కాళ్లూ చేతులూ చిన్నగా కదిలిస్తున్నాడు–రొమ్ముమీది సహజ వజ్రకవచం, పుట్టుకతో వచ్చిన వజ్రకుండలాలు జిగేల్మంటుండగా. ఏడుపాపుకోలేక కన్నపేగును మళ్లీ పైకెత్తబోయింది ఆ చిన్నారి. తల అడ్డంగా ఆడిస్తూ ఆమెనాపి వెదురుబుట్టను అలలమీదికి తోసింది ముసలిదాది. కలహంసలా కదలిపోతున్నది పేటిక.

"పరమేశ్వరా! ఏ తల్లికీ రాకూడదు ఈ కడుపుకోత! అమాయకమైన ఒక చిన్న చాపల్యానికి, ప్రలోభానికి ఇంతపెద్దశిక్షా? అయ్యో! నాయనా!" గొంతు దాటి వెలికిదూకలేక దుర్భరనరక యాతన పడుతున్న కన్నె తల్లి వేదన.

కరకు కసాయి తనానికి ప్రతీకగా కాలవాహిని వంటి ఆనదీ ప్రవాహంలో తేలి ఊయలలూగుతూ కదలిపోతున్న ఆ అపూర్వ శిశుపేటిక–ఎన్ని వైపరీత్యాలకూ సంక్షోభాలకూ సంగ్రామ సంరంభాలకూ ఊతంకానున్నదో! ఊపిరులూదనున్నదో!

# 2

రాజమందిరానికి తిరిగివచ్చింది గాజువారిన ముఖంతో రహస్య ద్వారం నుండి ఆ రాచకన్నె. కుప్పకూలిపోయింది హంసతూలికా తల్పం మీద. కుంతిభోజుని పెంపుడు గారాజు పట్టి, కుందనపు బొమ్మ–బంగారు శయ్యకు వ్రేలదీసిన, చిరుగాలి అలలకే కదలాడుతున్న పట్టుతెరల్లా గతస్మృతులు ముసురుకుంటుండగా!

★ ★ ★

"అమ్మా! కుంతీ! అమోఘతపస్సంపన్నులై అఘన ఘటన ధురీణులైన దుర్వాసమునీంద్రులు! మునికులానికే వన్నె! నమస్కరించు తల్లీ!"

తండ్రి సూచనతో మునికి పాదాభివందనం చేసింది ఒయ్యారాల దొంతి కుంతి. పరమప్రసన్నంగా పరికించి శిరఃకంపం చేశాడు దుర్వాసుడు.

"స్వామీ! సంతానంలేక అతిగారాబంగా నేను పెంచుకుంటున్న నా మేన మరిది యాదవనృపతి శూరుని కూతురు పృథ! వసుదేవుని సోదరి కుంతి!" విన్నవించుకున్నాడు కుంతిభోజుడు.

"మీరు చాతుర్మాస్యదీక్షలో మా అతిథిగా ఉన్నంతకాలమూ భక్తితో మిమ్ములను సేవించుకునే భాగ్యం ఈమెకు అనుగ్రహించండి. మహాత్ముల పరిచర్య మహాసౌభాగ్య హేతువు కదా!"

అర్ధ నిమీలిత నేత్రాలతో అనుమతి ప్రసాదించాడు దుర్వాసుడు. ఆయన అటువైపు కాగానే మెల్లగా జనాంతికంగా కూతురితో అన్నాడు కుంతిభోజుడు.

"అమ్మా! ఆయన అనుగ్రహిస్తే సమకూడనిది లేదు. ఆగ్రహిస్తే అంతంకానిదీ లేదు. ప్రసిద్ధిచెందిన కోపాయుధుడూ శాపాయుధుడూ సుమా! జాగ్రత్త! నీ వినయ విధేయతల మీదా, నైపుణ్యం మీదా ఉన్న నమ్మకం చేత నిన్నీ పనికి నియోగించాను. కృతార్థురాలివి కా!"

తలాడించింది కుంతి. దుర్వాసుని నిత్యసేవలు ప్రారంభమైనాయి. వెన్నెల సోకితేనే కందిపోయే పరమసుకుమారి కుంతి–కునుకనకా, చినుకనకా, వణుకనకా కంటిలో వత్తులు వేసుకొని స్వామిని సేవించు కుంటున్నది. అడగకముందే ఆయన నిత్యపూజాదికాలకు తపోయోగయాగ నిష్ఠలకూ అవసరమైనవన్నీ అందిస్తున్నది. నోటిలో మాట నోటిలో ఉండగానే అభిప్రాయం అర్థం చేసుకొని మసలుకొంటున్నది.

నిజానికి కోపిష్టులు స్వభావతః పసిపాపల్లాంటి వాళ్లు! భావోద్వేగాలను జీర్ణం చేసుకోలేని అమాయకులు! అనతి కాలంలోనే కంటికి రెప్పలా మసలుకుంటున్న కుంతి పరిచర్యలకు వెన్నలా కరిగిపోయాడు దుర్వాసుడు. అత్యాదరంతో దగ్గరికి పిలిచి, శిరస్సుపై నిగ్రహానుగ్రహ సమర్థమైన తన కుడి చేతినుంచి ఇలా అన్నాడు.

"అమ్మా! కుంతీ! నీ వినయవిధేయతలకూ, కంటికి కునుకులేని సేవా వ్యగ్రతకూ పరమ ముగ్ధుడనయ్యాను. నీకేంకావాలో కోరుకో తల్లీ!"

"అయ్యా! అతిగారాబంతో నన్ను కాలికి నేల తగులకుండ పెంచు కుంటున్న తండ్రి ఉన్నాడు. కన్ను సన్నల్లో సకల వైభవాలూ వైభోగాలూ ఉన్నాయి. మీ వంటి మహాత్ముల అనుగ్రహమూ ఇప్పుడు లభించింది. ఇంకా నాకేం కావాలి? మీ ఆశీర్వాదమే పదివేలు!"

"అలా కాదమ్మా! మా వంటి వారి ప్రసన్నత వ్యర్థంగా పోకూడదు. ముక్కోటి దేవతల్లో ఎవరైనా సరే నీవు తలచిన వెంటనే ప్రత్యక్షమై

సత్సంతానాన్ని ప్రసాదించే అమోఘమంత్రం నీకు ప్రసాదిస్తాను. పరిగ్రహించు!"

"నాకెందుకు స్వామీ?"

"ఏమో! అతివిచిత్ర కాలక్రమంలో ముమ్ముందు ఏం జరుగనున్నదో ఎవరికెరుక? మాకలా అనిపించింది, స్వీకరించు!"

'ఆజ్ఞ!'

★ ★ ★

నవవధువు ముఖారవిందానికి చందన చర్చలా నవవసంతం వసుధ నావేశించింది. హరిత భరితమైంది ప్రకృతి. స్వాగత గీతాలాలపిస్తున్నాయి గండుకోయిలలు.

ఒక సుప్రభాతవేళ! అంతఃపురం బంగారు కిటికీలకు అరుణవర్ణం అద్దుతున్న బాల భాస్కరుడు కనువిందుగా కనిపించాడు కుంతికి.

"సృష్టికే ఆరోగ్యప్రదాత! నిగమాగమ స్వరూపుడు! సూర్యనారాయణుడు! అబ్బ! ఎంత అందగాడు!" అనుకున్నది బాల్య చాపల్యంతో అప్పుడప్పుడే నవయౌవన ప్రాంగణంలో అడుగుపెడుతున్న కుంతి. ముని ఇచ్చిన మంత్రం ఈ దినకరుని కూడా దివి నుండి భువికి దింపుతుందా? పరీక్షించాలన్న అతిచిన్న ప్రలోభం వైపరీత్యాలకు దారితీసింది. తన చురుకు కాంతులు కుంతికి సుధాకర కిరణాలై సోకగా సమీపించాడు సప్తాశ్వరథికుడు, ఆకాశ పథవర్తి ఆదిత్యమూర్తి!

ప్రత్యక్షమైన స్వామికి అర్ఘ్యపాద్యాలిచ్చి ఆదరించింది కుంతి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Kunti](http://kinige.com/book/Kunti)**

* * *